

సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper

సంకలనం : తెలుగుదేశం పార్టీ | 09 సెప్టెంబర్ 2022 శుక్రవారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 209


మేం అన్నాక్యాంటీన్లు పెడితే...

## జగన్ రెడ్డికి కడుపుమంట దేనికి?



- పేదోళ్ల నోటికాడ కూడుతీయడం దుర్మార్గం
- టీడీపీనేతలపై దాడులు చేసిన వారిని వదలం
- అవినీతి, అరాచకాలను ప్రశ్నిస్తే కేసులా?
- ఎంతమందిని అరెస్టు చేస్తారో చూస్తాం
- జనం తిరగబడితే మీ ముఖాలు పరారే!
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- తెనాలిలో నరేంద్రనాథ్ కుటుంబానికి పరామర్శ
- అండగా ఉంటామని భరోసా

5



అమరావతి రైతుల త్యాగాలు వృథాపోవు...

## ధర్మానిదే అంతిమ విజయం!

- వారిది ఉక్కు సంకల్పం... మీరు ఏమీ చేయలేరు
- రైతుల ఉద్యమాన్ని అణచివేతలతో అడ్డుకోలేరు
- అమరావతికి అన్ని పార్టీల ఆమోదం ఉంది
- రాష్ట్ర ప్రయోజనాల కోసమే దీనిని ఎంపిక చేశాం
- హైదరాబాద్ మాదిరి అభివృద్ధి చేయాలని భావించా!
- తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు
- అమరావతి వివాదాలు - వాస్తవాలు పుస్తకావిష్కరణ

4

జాతీయం

### కాంగ్రెస్‌కు సంజీవని 'భారత్ జోడోయాత్ర'



6

అంతర్జాతీయం

బ్రిటన్‌ను సుదీర్ఘకాలం పాలించిన రాణి

### ఎలిజబెత్-2 అస్తమయం



7

## కాకాణి జీవితమంతా దొంగబతుకే!


- లోకేష్ జనం మధ్య తిరిగే పులి... మీలా దాక్కునే పిల్లికాదు జగన్ రెడ్డీ!
- మా నేతలపై పిచ్చివాగుడు వాగితే తాటతీస్తాం!
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ

- దళితులు మైనార్టీలను పొట్టన బెట్టుకున్న నరరూప రాక్షసుడు
- కోర్టులో పత్రాలు దొంగిలించిన ఘనుడు
- టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎం.ఎస్. రాజు



9

# మహాపురుషుడి మైలురాళ్లు



## ఎస్.ఎల్.బి.సి.

శ్రీశైలం ఎడమ కాలువ
నిర్మించి నల్గొండ జిల్లాలో
2లక్షల70వేల ఎకరాలకు
సాగునీరు అందించిన
రైతుబాంధవుడు
అన్న ఎన్.టి.ఆర్

- టి.డి జనార్ధన్


## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ

### ప్రతిపక్షంలో కీలక పాత్ర

1989-94 మధ్య శాసనసభా
కాలంలో అన్న గారు
"గెలిచి అసెంబ్లీకి వెళ్తా" అని
ప్రతిజ్ఞ చేసిన అనంతరం
శాసనసభలో
కీలక పాత్ర పోషించారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్









ఆడపడుచులకు
స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన
సమజీవనం కలిగించాలన్నదే
తెలుగుదేశం ఆశయం

#100YearsOfNTR #NTRLivesOn

# పాదయాత్ర హామీ ఏమైంది జగన్ మోసపు రెడ్డి?

తేది : 24-12-2018
స్థలం : శ్రీకాకుళం జిల్లా, టెక్కలి
హామీ : కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు ఉచితం - రూ.8 లక్షలు భరిస్తాం

87

95% హామీల అమలు అంటే ఇదేనా?



➜ మహానేత కాలంలో జరిగినట్లే.. మూగ, చెవిటి పిల్లలు అందరికీ రూ.6 లక్షల నుంచి రూ.8 లక్షలు ఖర్చయ్యే కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తాం.

నేడు

మూగ, చెవిటి పిల్లలకు ఉపయోగపడే కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు నిలిపివేశారు.

## మాట తప్పి మడమ తిప్పిన జగన్‌రెడ్డి

## మేం అన్నాక్యాంటీన్లు పెడితే...

# జగన్‌రెడ్డికి కడుపుమంట దేనికి?

- పేదోళ్ల నోటికాడ కూడుతీయడం దుర్మార్గం
- టీడీపీనేతలపై దాడులుచేసిన వారిని వదలం
- అవినీతి, అరాచకాలను ప్రశ్నిస్తే కేసులా?
- ఎంతమందిని అరెస్టు చేస్తారో చూస్తాం
- జనం తిరగబడితే మీ మూకలు పరారే!
- టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- తెనాలిలో నరేంద్రనాథ్ కుటుంబానికి పరామర్శ

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - తెనాలి)



రాష్ట్రంలో ఆకలిగొన్న పేదలకు పట్టెడన్నం పెట్టేందుకు మాపార్టీ నేతలు వారి ఆర్థికస్తోమతకు అనుగుణంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సొంతనిధులతో అన్నాక్యాంటీన్లు ఏర్పాటుచేస్తున్నారు. ఈ విషయంలో జగన్‌రెడ్డికి కడుపుమంట దేనికో అర్థంకావడం లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుయ్యబట్టారు. ఇటీవల తెనాలిలో మృతి చెందిన టీడీపీ సీనియర్ నేత నరేంద్రనాథ్ కుటుంబాన్ని లోకేష్ గురువారం పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అన్నా క్యాంటీన్లపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఆయన తప్పుబట్టారు. ఈ ప్రభుత్వం అన్నం పెట్టదు, పెట్టే వాళ్లను పెట్టనివ్వదు... మంగళగిరి, కుప్పం, తెనాలి అన్ని చోట్లా అన్న క్యాంటీన్లను అడ్డుకున్నారు. పేదవాడి నోటికాడ కూడు తీయడం దుర్మార్గం. రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇంతలా భయపడుతోందని ప్రశ్నించారు. టీడీపీ అన్న క్యాంటీన్లు నడిపితే వారికి అభ్యంతరం దేనికి? తమిళ నాడులో జయలలిత అమ్మ క్యాంటీన్లు పెడితే స్టాలిన్ ప్రభుత్వం వాటిని కొనసాగిస్తోంది. ప్రజలకు మేలు చేసే మంచి పనులు కొనసాగించకపోతే అన్నార్తుల ఆకలితీర్చేందుకు మేం ప్రయత్నిస్తుంటే జగన్‌రెడ్డి ప్రభుత్వం అడ్డుకోవడం వారి శాడిజాన్ని చాటుతోందని లోకేష్ పేర్కొన్నారు.

**టీడీపీనేతలపై తిరుగుదాడులు**

టీడీపీ నేతలపై వరుస దాడులు జరుగుతున్నాయి. విజయవాడలో చెన్నుపాటి గాంధీపై దాడి చేశారు. దాడికి పాల్పడిన వైసీపీ మూకలను వదిలేది లేదని లోకేష్ స్పష్టం చేశారు. రేపు మా ప్రభుత్వం వచ్చాక వారి సంగతిచూస్తాం. తప్పు చేసినవారంతా శిక్ష అనుభవించక తప్పదని లోకేష్ హెచ్చరించారు. జగన్‌రెడ్డి అరాచకాలు, అవినీతిని ప్రశ్నిస్తే కేసులు పెడతారా? ఎంతమందిపై పెడతారో చూస్తాం. నాపైనా 15 కేసు లు పెట్టారు, 7సార్లు స్టేషన్‌కు తీసుకెళ్లారు... ఏం చేయగలిగారు... ప్రజలు తిరగబడితే జగన్‌రెడ్డి మూక లు, పోలీసులు ఏమీ చేయలేరని లోకేష్ పేర్కొన్నారు.

**నరేంద్రనాథ్ కుటుంబానికి అండగా ఉంటాం**

ఇటీవల మరణించిన పార్లమెంటు సమన్వయకర్త, పార్టీ నేత పాటిబండ్ల నరేంద్ర నాథ్ కుటుంబాన్ని యువనేత లోకేష్ గురువారం పరామర్శించారు. నరేంద్రనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. 2019 ఎన్నికల తర్వాత నరేంద్రనాథ్ నాకు పరిచయం అయ్యారు. టీడీపీ ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పని చేస్తున్నారు. మళ్లీ టీడీపీ గెలవాలని బలంగా ఆకాంక్షించారు. ఆయన మరణించిన విషయం తెలిసి చాలా బాధపడ్డాను.నరేంద్రనాథ్ కుటుంబానికి టీడీపీ అండగా ఉంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.



## టీడీపీ ఆధ్వర్యంలో పొలిటికల్ ఇంటర్న్‌షిప్

- ఫస్ట్ బ్యాచ్‌లో వివిధ రాష్ట్రాల యువతకు శిక్షణ
- కోర్సు పూర్తిచేసిన వారితో నారా లోకేష్ భేటీ



అమరావతి: భవిష్యత్తు రాజకీయ నేతలను తీర్చిదిద్దే సరికొత్త కార్యక్రమానికి టీడీపీ శ్రీకారం చుట్టింది. పొలిటికల్ ఇంటర్న్‌షిప్ పేరిట రాజకీయాల్లో నిష్ణాతులను రూపొందించే ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులు తమ శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా తొలి బ్యాచ్‌కు చెందిన యువతీయువకులతో టీడీపీ అగ్రనేత నారా లోకేశ్ గురువారం భేటీ అయ్యారు. వారితో తాను జరిపిన భేటీకి సంబంధించిన ఫొటోలను ఆయన సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. ఈ సందర్భంగా వారితో జరిపిన చర్చలు తనకు ఆహ్లాదాన్నిచ్చాయని ఆయన పేర్కొన్నారు.

### కన్నుపొడిచినోళ్లకు

## స్టేషన్ బెయిల్ ఇస్తారా?

**పోలీసుల తీరుపై చంద్రబాబు మండిపాటు**

అమరావతి: విజయవాడలో టీడీపీనేత గాంధీపై వైసీపీ మూకలు మారణాయుధాలతో హత్యాయత్నం చేశాయి... కన్ను పొడిచినా స్టేషన్ బెయిల్ ఇవ్వడమేమిటని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పోలీసుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. ఈమేరకు గురువారం ట్విట్టర్‌లో స్పందిస్తూ... కన్ను పొడిచినా స్టేషన్ బెయిల్ ఇస్తారా... ఇలాంటి పోకడలతో రాష్ట్రంలో పోలీసు అధికారులు మరోసారి తామేంటో.... తమ శాఖ తీరేంటో.. తాము ఎటువైపో స్పష్టంగా చెప్పారు. కుప్పంలో సాధారణ నిరసనలు చేపట్టిన వారిపై హత్యాయత్నం సెక్షన్ పెట్టి రిమాండ్‌కు పంపిన పోలీసులు... విజయవాడలో దాడిచేసి కన్ను పోగొట్టిన నిందితులకు మాత్రం స్టేషన్ బెయిల్ ఇచ్చి ఇంటికి పంపారు. ఈ రెండు ఘటనల్లో ఖాకీల తీరు పోలీసు శాఖ ప్రతిష్టనే మాయని మచ్చ. ప్రభుత్వ ప్రాపకం కోసం పోలీసులు మరీ ఇంతగా సాగిలపడటాన్ని ప్రజలు ఎవరూ ఆమోదించరు. ఏపీ పోలీస్ అనే బ్రాండ్ సర్వనాశనం కావడానికి, ప్రజలకు పోలీసులపై నమ్మకం పోడానికి ఈ ఘటన చాలు. మీరు ప్రజల సొమ్ముతో జీతాలు తీసుకునేది నిందితులను రక్షించేందుకు కాదని గుర్తించండి. చట్టప్రకారం పని చేయాల్సిందిగా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తిచేశారు.

## జాతీయం
## NATIONAL NEWS

# కర్తవ్య పథ్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ





### ఇండియా గేట్ వద్ద నేతాజీ విగ్రహావిష్కరణ

న్యూఢిల్లీ: న్యూఢిల్లీలోని విజయ్ చౌక్ నుంచి ఇండియా గేట్ వరకు విస్తరించి ఉన్న సెంట్రల్ విస్టా రీ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన కర్తవ్య పథ్‌ను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం సాయంత్రం ప్రారంభించారు. ప్రభుత్వం ప్రతి ష్ఠాత్మకంగా ఈ ప్రాజెక్టును చేపట్టింది. ఇండియా గేట్ నుంచి రాష్ట్రపతి భవన్ వరకు విస్తరించి ఉన్న రాజ్‌పథ్ పేరు కర్తవ్యపథ్‌గా మార్చారు. వలసవాద విధానాలు, చిహ్నాల మార్పే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కర్తవ్య పథ్ లో ఆహార స్టాళ్లు, నడక మార్గాలు, హరిత వనాలు ఉన్నాయి. దారిపొడవునా 16 వంతెనలు, రెండుచోట్ల బోటింగ్ ఏర్పాట్లు చేశారు. ఇక్కడ 1,125 వాహనాలు పార్కింగ్ చేసే అవకాశం ఉంది. ఘన వ్యర్థాల నిర్వహణ, తుపాను నీటి నిర్వహణ, వినియోగించిన నీటిని రీసైక్లింగ్ చేయడం, వర్షపు నీటిని పరిరక్షించడం, నీటి సం రక్షణ, ఇంధనం ఆదా వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేశారు. రూ.13,450 కోట్ల వ్యయం కాగల సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో త్రికోణాకారంలో పార్లమెంటు భవనం, సెంట్రల్ సెక్రటేరియట్, ప్రధాన మంత్రి నివాసం, కార్యాలయం, ఉప రాష్ట్రపతి నివాసం, కార్యాలయం నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టులో మొదట కర్తవ్య పథ్ పూర్తైంది. షాపూర్జీ పల్లోంజీ అండ్ కంపెనీ లిమిటెడ్ దీని రీడెవలప్‌మెంట్ చేసింది.

**నేతాజీ విగ్రహావిష్కరణ**

ఇండియా గేట్ వద్ద 28 అడుగుల ఎత్తయిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని ప్రధాని మోదీ ఆవిష్కరించి, పుష్పాంజలి ఘటించారు. 280 మెట్రిక్ టన్నుల బరువు గల ఏకశిలా బ్లాక్ గ్రానైట్‌పై ఈ విగ్రహం చెక్కారు. ఈ బ్లాక్ గ్రానైట్‌ను తెలంగాణ నుంచి ఢిల్లీకి తరలించి రెండు నెలల్లో విగ్రహాన్ని చెక్కారు.

అంతకు ముందు మోదీ సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో పని చేసిన కార్మికులతో మాట్లాడారు. ఇక్కడ పనిచేసిన శ్రమజీవులందరినీ రానున్న గణతంత్ర వేడుకలకు ఆహ్వానిస్తానని మోదీ వారికి చెప్పారు. అనంతరం ఇండియా గేట్ వద్ద ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మోదీ తిలకించారు. గడచిన తొమ్మిది దశాబ్దాల్లో సెంట్రల్ విస్టా ఎవెన్యూ అభివృద్ధి చెందిన తీరును ఈ ప్రదర్శనలో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌కు సంజీవని 'భారత్ జోడో యాత్ర'

### కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్

కన్యాకుమారి: 'భారత్ జోడో యాత్ర' కాంగ్రెస్ పార్టీకి సంజీవని లాంటిదని ఆ పార్టీ ప్రధాన కార్య దర్శి, రాజ్యసభ సభ్యులు జైరాం రమేష్ అన్నారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారిలో బుధవారం సాయంత్రం అధికారికంగా 'భారత్ జోడో యాత్ర'ను ప్రారంభించినప్పటికీ గురువారం ఉదయం నుంచి పాదయాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా జైరాం రమేష్ మాట్లాడారు. "ఈ యాత్ర కాంగ్రెస్ కు సంజీవని లాంటిదని నేను 100 శాతం నమ్ముతున్నాను. ఇది పార్టీకి పునరుజ్జీవం ఇస్తుంది. కాంగ్రెస్ పునరుద్ధరణ జరిగి, కొత్త అవతారం ఎత్తుతుంది. 137 ఏళ్లుగా కాంగ్రెస్ ఎన్నో అవతారాల్లో కనపడిం ది. ఇప్పుడు మరో కొత్త అవతారంలో కనపడుతుంది" అని పేర్కొన్నారు. బీజేపీ ఈ యాత్ర గురించి ఎంత ఎక్కువ మాట్లాడితే, ఆ పార్టీ కాంగ్రెస్కు అంత భయపడినట్లని అన్నారు. పురాణాల్లో సంజీవని ప్రాణాలను రక్షించినట్లు ఇప్పుడు కాంగ్రెస్ను ఈ యాత్ర రక్షిస్తుందని రమేష్ చెప్పారు.



**అగస్త్యీశ్వరంలో రాహుల్ గాంధీ పాదయాత్ర**

తమిళనాడులోని కన్యాకుమారిలో రాహుల్ గాంధీ గురువారం ఉదయం పాదయాత్రను ప్రారంభించారు. ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి ముందుకు సాగారు. ఆయన వెంట భారత్ యాత్రీస్ (కాంగ్రెస్ నేతలు) ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేశ్ బఘేల్, పార్టీ సీనియర్ నేతలు, ఎంపీలు చిదంబరం, కేసీ వేణుగోపాల్ తదితరులు ఉన్నారు. అనంతరం రాహుల్ గాంధీ అగస్త్యీశ్వరంలో పాదయాత్ర చేపట్టారు.



దారిపొడవునా ప్రజల్ని పలకరిస్తూ వెళుతున్నారు. ప్రజలు చెప్పే విషయాలు, వారి బాధలు వింటున్నారు. 2017లో ఆత్మహత్య చేసుకున్న నీట్ అభ్యర్థిని అనిత కుటుంబాన్ని పరామర్శించారు. అనిత తండ్రి షణ్ముగం, సోదరుడు మణిరత్నం కొద్దిసేపు రాహుల్ వెంట నడిచారు.

# బ్రిటన్‌ను సుదీర్ఘకాలం పాలించిన రాణి

# ఎలిజబెత్-2 అస్తమయం

## ప్రపంచవ్యాప్తంగా ఎన్నో చారిత్రక సంఘటనలకు సాక్షి



లండన్: బ్రిటన్‌లో సుదీర్ఘకాలం పాలించిన క్వీన్ ఎలిజబెత్ 96వ ఏట గురువారం మరణించారు. ఆమె 70 సంవత్సరాలు బ్రిటన్ ను పాలించారు. శతాబ్దాల ప్రోటోకాల్ ప్రకారం, ఆమె పెద్ద కుమారుడు, చార్లెస్ (73) రాజుగా ఎంపికయ్యారు. రాజ కుటుంబం - కింగ్ చార్లెస్, మనవలు విలియం, హ్యారీ వారి కుటుంబాలు - స్కాటిష్ హైలాండ్స్‌లోని ఆమె బాల్మోరల్ రిట్రీట్ వద్ద గుమిగూడారు. అక్కడ ఆమె తన చివరి రోజులు గడిపింది. యుకె జూన్‌లో గొప్ప కార్యక్రమాలతో దేశానికి 70 సంవత్సరాల సేవను గుర్తుచేసుకోవడానికి క్వీన్స్ ప్లాటినం జూబ్లీని జరుపుకుంది.

2015లో, క్వీన్ ఎలిజబెత్ తన ముత్తాత క్వీన్ విక్టోరియాను అధిగమించి, ఎక్కువ కాలం పనిచేసిన బ్రిటిష్ రాణిగా నిలిచారు. ప్రపంచంలోనే ఎక్కువ కాలం పాలించిన రెండవ రాణిగా ఆమె గుర్తింపు సాధించారు. యుకె ప్లాటినం జూబ్లీ మైలురాయిని రాయల్ పెరేడ్‌లు, వీధి పార్టీలు, ప్రదర్శనలతో జరుపుకున్నప్పుడు రాణి ఒక లేఖలో దేశానికి కృతజ్ఞతలు తెలుపుతూ " 70 సంవత్సరాలు ఎలా గుర్తుకు తెచ్చుకోవాలనే విషయానికి వస్తే, అనుసరించడానికి మార్గదర్శక పుస్తకం లేదు. ఇది నిజంగా మొదటిది" అని ఆమె రాసింది.

రాణి తన ఆరోగ్యం కారణంగా కొన్ని కార్యక్రమాలను కోల్పోయింది. ప్రిన్స్ చార్లెస్ , రెండవ వరుసలో ఉన్న ప్రిన్స్ విలియం హాజరయ్యారు. ఆమె జూబ్లీ పోటీ ముగింపులో బకింగ్‌హామ్ ప్యాలెస్ బాల్కనీలో కనిపించింది. ఆమె చాలా [illegible], స్టాంపులు, నోట్లు మరియు నాణేలపై కనిపించే ఏకైక రాణి. ప్రసిద్ధ సంస్కృతిలో అమరత్వం పొందింది. చార్లెస్, డయానాల విడాకుల నుండి ఆమె రెండవ కుమారుడు ప్రిన్స్ ఆండ్రూ దోషిగా తేలిన పెడోఫైల్ జెఫ్రీ ఎప్స్టీన్ , హ్యారీ మరియు మేఘన్ రాజ జీవితాన్ని విడిచిపెట్టడం వరకు ఆమె కొన్ని అతిపెద్ద రాయల్ కుంభకోణాలను ఎదుర్కొంది.

### ఎన్నో చారిత్రక ఘట్టాలకు ఆమె సాక్షి

కానీ అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ హత్య నుండి చంద్రుని ల్యాండింగ్ వరకు, బెర్లిన్ గోడ పతనం నుంచి కోవిడ్ మహమ్మారి వరకు ఆధునిక చరిత్రలో అత్యంత సంఘటనాత్మక క్షణాలకు ఆమె సాక్షి. ఆమె తన హయాంలో విన్‌స్టన్ చర్చిల్ నుండి లిజ్ ట్రస్ వరకు 14 మంది %ఖఖ% ప్రధాన మంత్రులను చూసింది. మొదట, ఆమె లండన్‌కు తిరిగి రావడానికి చాలా అనారోగ్యంతో ఉన్నందున స్కాట్లాండ్‌లోని బాల్మోరల్‌లో లిజ్ ట్రస్‌ను నియమించింది. ఆమె భర్త, ప్రిన్స్ ఫిలిప్, ఏప్రిల్ 2021లో మరణించారు. కోవిడ్ ప్రోటోకాల్ కారణంగా రాణి అంత్యక్రియల సమయంలో సెయింట్ జార్జ్ చాపెల్ యొక్క క్వైర్‌లో ఒంటరిగా కూర్చున్న చిత్రం ప్రపంచాన్ని కదిలించింది.






## మా రాణి మరణవార్త

# ప్రపంచానికే షాక్!

### బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ సంతాపం



లండన్: "హెర్ మెజెస్టి ది క్వీన్ మరణం దేశానికి, ప్రపంచానికి పెద్ద షాక్" అని బ్రిటన్ ప్రధాని లిజ్ ట్రస్ అన్నారు. యుకె ప్రధానిగా లిజ్ ట్రస్ బాధ్యతలు చేపట్టిన రెండు రోజులకే క్వీన్ ఎలిజబెత్ మరణ వార్తను 10 డౌనింగ్ స్ట్రీట్ మెట్ల నుండి గురువారం ఆమె ప్రకటించాల్సి వచ్చింది. ఆమె ప్రకటన పూర్తిగా సారాంశం ఇలా ఉంది.

"బల్మోరల్ నుండి మేము ఇప్పుడే విన్న వార్తలతో అందరం దిగ్భ్రాంతికి గురయ్యాం. హెర్ మెజెస్టి ది క్వీన్ మరణం దేశానికి, ప్రపంచానికి పెద్ద షాక్. క్వీన్ ఎలిజబెత్ ఆధునిక బ్రిటన్ నిర్మించబడిన శిల. ఆమె హయాంలో మన దేశం అభివృద్ధి చెందింది. బ్రిటన్ ఈ రోజు గొప్ప దేశంగా నిలవడం ఆమె వల్లనే. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఆమె సింహాసనాన్ని అధిరోహించింది. ఆమె కామన్వెల్త్ అభివృద్ధికి ఎ ఏడు దేశాలతో కూడిన చిన్న సమూహం నుండి ప్రపంచంలోని ప్రతి ఖండంలో విస్తరించి ఉన్న 56 దేశాల కుటుంబానికి ధీటుగా నిలిచింది. మనం ఇప్పుడు ఆధునిక, అభివృద్ధి చెందుతున్న, చైతన్యవంతమైన దేశం. నమ్మగా ఉండే క్వీన్ ఎలిజబెత్ మాకు అవసరమైన స్థిరత్వం, బలాన్ని అందించింది. ఆమె గ్రేట్ బ్రిటన్ యొక్క ఆత్మ. ఆమె జ్ఞాపకాలను నుంచి మమ్మల్ని ఎవరూ విడదీయలేరు. ఆమె మా సుదీర్ఘకాలం పాలించిన చక్రవర్తి. 70 ఏళ్లుగా ఇంత గౌరవంగా అధ్యక్షత వహించడం అసాధారణ విజయం. ఆమె సేవా జీవితం మా సజీవ జ్ఞాపకాలకు మించి విస్తరించింది. ఆమె యునైటెడ్ కింగ్‌డమ్‌లోనే గాక ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలచే ఆరాధించబడింది. ఆమె నాకు, చాలా మంది బ్రిటన్లకు వ్యక్తిగత ప్రేరణ. విధి పట్ల ఆమెకున్న అంకితభావం మనందరికీ ఒక ఉదాహరణ. ఈ వారం ప్రారంభంలో 96 సంవత్సరాల వయస్సులో ఆమె నన్ను తన 15వ ప్రధానమంత్రిగా నియమించి తన విధులను నిర్వర్తించాలని నిశ్చయించుకుంది. ఆమె తన జీవన ప్రయాణంలో 100 కంటే ఎక్కువ దేశాలను సందర్శించింది. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది జీవితాలను స్పృశించింది అని లిజ్ ట్రస్ తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.

# కాకాణి జీవితమంతా దొంగబతుకే!

- దళితుల భూములు కబ్జాలకు పాల్పడిన చరిత్ర కలిగిన
  నరరూప రాక్షసుడు
- పదవి చేపట్టిన రెండోరోజే కోర్టులో పత్రాలు
  దొంగిలించిన ఘనుడు
- లోకేష్‌కు వచ్చిన స్పందన చూసి వైసీపీ నేతల
  పిచ్చిప్రేలాపనలు
- భూకబ్జాలు చేయడంలో దిట్ట కాకాణి గోవర్ధనరెడ్డి
- లోకేష్‌ను విమర్శించే అర్హత వైసీపీ నేతలకు లేదు
- బాబును తిట్టకపోతే మంత్రి పదవి ఊడుద్దని భయం
- టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజా



అమరావతి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ కావలి పర్యటనకు ప్రభంజనంలా వచ్చిన జనాన్ని చూసి జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు పిచ్చి ప్రేలాపనలు పేలుస్తున్నారని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఎంఎస్ రాజా మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధిత దళిత కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన లోకేష్ కార్యక్రమాలకు జనం భారీస్థాయిలో రావడంతో వైసీపీ నేతల్లో వణుకు పుట్టిందన్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున, కావలి శాసనసభ్యులు ప్రతాప్ రెడ్డి ప్రెస్‌మీట్‌లు పెట్టి కారుకూతలు కూశారని మండిపడ్డారు. కాకాణి గోవర్ధన సర్వేపల్లి నియోజకవర్గంలో అనేక అక్రమాలకు పాల్పడినట్లు చెప్పారు. ఆయన కబ్జాలు చేయడంలో దిట్టని ఆరోపించారు. ఆయన చేయని దందా లేదన్నారు. దళితుల భూములు ఆక్రమించుకొని వారికి అన్యాయం చేసినట్లు తెలిపారు. మాగుంట లేఅవుట్ లో ఫోర్జరీ సంతకాలతో స్థలాలను అమ్ముకున్నారని చెప్పారు. రిటైర్డ్ ఉద్యోగుల భూములను బలవంతంగా లాక్కొని రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు పేర్కొన్నారు. అక్రమ మైనింగ్‌పై మాజీ మంత్రిగా అనిల్ కుమార్ యాదవ్ విచారణ చేపడితే కాకాణి గోవర్ధన్ రెడ్డి అక్రమ మైనింగ్‌కు పాల్పడుతున్నట్లు తేలిందన్నారు. గోవర్ధన రెడ్డి మంత్రి అయిన మూడవ రోజే తన అపార్ట్‌మెంట్ లో మైనార్టీ యువకుడు చనిపోయాడని, అతని కుటుంబానికి రూ.3 లక్షలు ఇచ్చి బెదిరించినట్లు చెప్పారు. మంత్రి అయిన రెండవ రోజు అతనిపై ఉన్న కేసు తాలూకు ఫైళ్లని దొంగల సాయంతో దొంగిలించినట్లు తెలిపారు. ఆ ఘటనపై జిల్లా ఎస్పీ ఒక కథ అల్లి చెప్పినట్లు పేర్కొన్నారు. ఆ ఫైళ్లని దొంగిలించటం వల్ల ఏ దొంగలకు ఉపయోగమో ప్రజలందరికీ తెలుసన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి పోలీసు స్టేషన్‌కి తీసుకెళ్ళి లాఠీలతో కొట్టించినట్లు తెలిపారు. లాకప్ డెత్ చేయించడానికి కూడా వెనకాడటం లేదని మండిపడ్డారు. కాకాణి గోవర్ధన రెడ్డి చరిత్ర ఇదని చెప్పారు. ఇంతటి నేర చరిత్ర ఉన్న వ్యక్తి నిజాయితీతో రాజకీయాలలో ఉన్న యువనేత నారా లోకేష్‌ను విమర్శించడం చెయ్యాలు నేరాలు చల్లించినట్లుందన్నారు. జగన్ రెడ్డి రోడ్డుపైకి రావాలంటే వేల మంది పోలీసుల రక్షణ అవసరమని, లోకేష్ కు అలాంటి అవసరం లేదని చెప్పారు. భాష మార్చుకోవాలని బూతులు మాట్లాడే కొడాలి నాని వంటివారికి చెప్పాలని హితవోధ చేశారు.

### బాబును తిట్టకపోతే
### మంత్రి పదవి నుంచి తొలగిస్తామని బెదిరింపు

చంద్రబాబు నాయుడు, లోకేష్ లను తిట్టకపోతే మంత్రి పదవి నుంచి తొలగిస్తానని మంత్రి మండలి సమావేశంలో జగన్‌రెడ్డి హెచ్చరించినట్లు తెలిసిందన్నారు. జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి హత్యలు, అత్యాచారాలు అధికమైనట్లు తెలిపారు. దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు జరుగుతుంటే ఏ రోజూ నోరు మెదపని మంత్రి మేరుగ నాగార్జున ఈ రోజు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.

### నీచ చరిత్ర కలిగిన రాజారెడ్డి

ఎంతో మంది మహిళల తాళిబొట్లు తెంపిన నీచ చరిత్ర కలిగిన వ్యక్తి రాజారెడ్డి అని, అలాంటి వ్యక్తి మనవడికి జరుగుతుంది లక్షణాలే అబ్బాయన్నారు. ఫ్యాక్షనిస్టుగా మైనింగ్ యాజమాన్యాన్ని చంపి మైనింగ్ లను స్వాధీనం చేసుకున్న దుర్మార్గులు వారని, అటువంటి రక్త చరిత్ర కలిగిన వారికి లోకేష్ గురించి మాట్లాడే అర్హతలేదన్నారు. వైసీపీ నాయకులు అసెంబ్లీ లో మాట్లాడే భాషను చూసి జనం టీవీలు కట్టేస్తున్నట్లు తెలిపారు.

విమర్శించకపోతే మంత్రి పద వులు తీసేస్తామని జగన్ బెదిరించడంతో కుక్కల్లా మొరుగు తున్నారని మండిపడ్డారు. వైసీపీ దురాగతాలకు దళిత డాక్టర్ మరణించినందువల్లే కావలి ప్రజలు లోకేష్‌కు మద్దతుగా నిలిచాన్నారు. ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయిందెవరో కాకాణి తన నాయకుడు జగన్‌రెడ్డిని అడిగి తెలుసుకోవాలని ఎంఎస్ రాజా హితవుపలికారు.

# లోకేష్ జనం మధ్య తిరిగే పులి...

- మీలా దాక్కునే పిల్లికాదు జగన్ రెడ్డీ!
- ఆయనను చూస్తే వైసిపికి వెన్నులో వణుకు
- మా నేతలపై పిచ్చివాగుడు వాగితే తాటతీస్తాం!
- టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ



అమరావతి: పులిలా బయటికొచ్చే లోకేశ్ ఎక్కడ? జనానికి భయపడి పిల్లిలా తాడేపల్లిలో దాక్కొనే జగన్ ఎక్కడ? అని టీడీపీ అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ ప్రశ్నించారు. లోకేశ్ తెగింపు, ధైర్యం, మాటతీరు చూసి వైసీపీ నాయకులకు లాగులు తడుస్తున్నాయి. లోకేశ్‌కు లభిస్తున్న ఆదరణ చూసి వైసీపీకి వెన్నులో వణుకు పుట్టింది. వైసీపీ తుప్పును తొలగించడానికి వచ్చిన నిప్పు నారా లోకేశ్. నెల్లూరులో ఎవరైనా ఫోర్ ట్వంటీ ఉన్నారంటే అది కాకాణి గోవర్ధన్ రెడ్డే. మరొకరు కాదు. ప్రశాంతంగానున్న నెల్లూరును కాకాణి సర్వ నాశనం చేశారు. చంద్రబాబు, లోకేశ్‌ల గురించి పిచ్చివాగుడు వాగితే తాట తీస్తాం. వైసీపీ నాయకులు ఎదుటివారి గురించి హేళనగా మాట్లాడటం మానాలి. వైసీపీకి చుక్కలు చూపించడం ఆరంభమైంది. వైసీపీ నాయకుల తమ తప్పు తెలుసుకొని నష్టం జరిగినవారిని పరామర్శించాల్సిన అవసరముంది. పోలీసుల ప్రొటెక్షన్ లేకుండా జగన్ రోడ్డుపైకి రాగలడా? ఆపదలో ఉన్న ప్రజల కోసం లోకేశ్ ధైర్యంగా బయటికి వచ్చి వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నారు. అది లోకేశ్ గొప్పతనం. లోకేష్ బాధితుల తరఫున ఫైట్ చేస్తున్నాడనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని గ్రీష్మ పేర్కొన్నారు.

### నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం!

వైసిపి నేతలు నోటికేది వస్తే అది మాట్లాడితే ఊరుకునేదిలేదు. పిచ్చి ప్రేలాపనలు పేలిస్తే ఒక్కొక్కరి తాట తీస్తాం. కాకాణి గోవర్ధన్ రెడ్డి నోటికి అదుపూ అదుపు లేకుండా పోయాయి. ఆయన మంత్రి అయ్యాక అనేకమంది మహిళలపై అఘాయిత్యాలు జరిగాయి. వారి గురించి ఏనాడూ నోరెత్తలేదు. అమ్మాయిపై యాసిడ్ పోసి గొంతు కోశారు. దళితులపై దౌర్జన్యాలు చేస్తున్నారు. లాకప్ డెత్ లు కూడా జరుగుతున్నాయి. ఆడపిల్లలు రోడ్డుపైకి రావాలంటేనే భయపడుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కాకాణిపై కేసు వేసిన విషయం మరచిపోయినట్లున్నారు. చంద్రబాబు, లోకేశ్ ల గురించి ఇంకోసారి మాట్లాడితే ఊరుకునేదిలేదు ఖబడ్దార్.. అని టీడీపీ అధికార ప్రతినిధి కావలి గ్రీష్మ హెచ్చరించారు.

# గాంధీపై కేసును పోలీసులే నీరుగారుస్తున్నారు



- తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారమే చెన్నుపాటి గాంధీపై దాడి
- పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తాం
- పటమట స్టేషన్‌ను ముట్టడించిన ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ నేతలు



విజయవాడ: టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెన్నుపాటి గాంధీపై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు నీరుగారుస్తున్నారని, గాయం నివేదిక లేకుండా పోలీసులు కోర్టుకు రిమాండ్ రిపోర్టును సమర్పించిన తీరుకు నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి ఉమ్మడి కృష్ణాజిల్లా నాయకులు విజయవాడ ఆటోనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయం నుండి పటమట పోలీస్ స్టేషన్ వరకు కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి స్టేషన్ ఎదుట ఎఫ్ఐఆర్ కాపీలను దగ్ధం చేశారు. పదునైన మెటల్‌తో దాడి చేయడం వల్లే కంటికి గాయమైందని వైద్యులు నివేదిక ఇచ్చినా పోలీసులు నిందితుల్ని కాపాడే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ నేతలను కాపాడేందుకు కేసును నీరుగారుస్తున్న పోలీసులపై ప్రైవేటు కేసులు వేస్తామని తెలుగుదేశం నేతలు స్పష్టం చేశారు.

**ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం మాట్లాడుతూ** పార్టీ సీనియర్ నాయకుడు, విజయవాడలో 4సార్లు కార్పొరేటర్‌గా చేసిన చెన్నుపాటి గాంధీపై వైఎస్సార్‌సీపీకి చెందిన గూండాలు హత్యాయత్నం చేస్తే పోలీసులు పక్షపాత వైఖరితో హత్యాయత్నాన్ని ఒక చిన్న సంఘటనగా చిత్రీకరిస్తూ కేసును నీరుగారుస్తున్నారని, దాడి చేయడం వల్లే కంటికి గాయమైందని వైద్యులు నివేదిక ఇచ్చినా పోలీసులు నిందితుల్ని కాపాడే విధంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. పార్టీ నాయకులపై దాడులకు నిరసనగా జిల్లాలోని అన్ని మున్సిపాల్టీలు, గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

**కృష్ణాజిల్లా అధ్యక్షులు కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ** గాంధిపై హత్యాయత్నం జరిగితే 307 పెట్టకుండా ముద్దాయిలకు సహకరించే విధంగా సెక్షన్లను వారికి అనుకూలంగా పెట్టి పోలీసుల పక్షపాత వైఖరిని ఖండించారు.

**పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ** రాష్ట్రంలో ఆటవిక పరిపాలన సాగుతోందని, జగన్ ముఖ్యమంత్రిత్వంలో పోలీసువ్యవస్థ స్వతంత్రంగా వ్యవహరించటం మర్చిపోయింది, పూర్తిగా నిర్వీర్యమైపోయింది. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పోలీసు వ్యవస్థ తమ తాబేదారులు నాయకుంటుంది అధికార పార్టీ, సజ్జల ఏం చెబితే అదే జరుగుతుంది తప్ప చట్టప్రకారం వ్యవహరించటంలో తప్పటడుగులు వేస్తోందని విమర్శించారు. తప్పుడు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఎస్ఐపై హైకోర్టులో ప్రైవేటు కేసు వేస్తున్నామని తెలిపారు.

పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పీనల్ కోడ్ అమలవుతుందని, పోలీసులు వ్యవహరిస్తున్న తీరు చూస్తే వీళ్లు ఐపీఎస్‌లు కాదు జేపీఎస్‌లని చెప్పాలి జగన్ పోలీసులు వీళ్లంతా అని విమర్శించారు. చెన్నుపాటి గాంధిపై హత్యాయత్నాన్ని ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందని పోలీసులు అనడాన్ని చూస్తుంటే కేసును నీరుగారుస్తున్నారని అర్థమవుతుంది.

**రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న మాట్లాడుతూ** రాష్ట్రంలో పోలీస్ స్టేషన్‌లు జగన్ స్టేషన్‌లుగా మారాయని, కన్నుపోగొట్టుకున్న గాంధీ ఇంకా ఆస్పత్రిలో ఉన్నారు. హత్యాయత్నం చేసిన దుండగులు బెయిల్‌పై విడుదలై తిరుగుతున్న పరిస్థితి. హత్యాయత్నం చేసిన తరువాత దుండగుల ఇంటి వద్ద పోలీసులు ప్రొటెక్షన్ ఇవ్వడం దారుణం.

**ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ** పోలీసులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా అవి బుట్టదాఖలవుతున్నాయి, ఇక పోలీస్ స్టేషన్ వల్ల ఏ ప్రయోజనం లేదని ఎఫ్ఐఆర్‌లు తగలబెడుతున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ స్పీకర్‌లు మండలి బుద్ధ ప్రసాద్, బూరగడ్డ వేదవ్యాస్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఎమ్మెల్సీలు బచ్చుల అర్జునుడు, పరుచూరి అశోక్‌బాబు, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు శ్రీరాం రాజగోపాల్, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, బ్యావల దేవదత్, బోడే ప్రసాద్, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కె. నాగుల్ మీరా, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు గన్నే వెంకట నారాయణ ప్రసాద్, కొత్త నాగేంద్రకుమార్, ఎస్.ఫిరోజ్, కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, చెన్నుపాటి ఉషారాణి, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు వీరంకినేని శివరాం ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో చిచ్చుపెడుతున్న బొల్లా

- పోలీసులు అత్యుత్సాహం తగ్గించుకుంటే మంచిది : జీవీ ఆంజనేయులు



పల్నాడు: తన రాజకీయ స్వార్థం కోసం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు ప్రశాంతంగా ఉన్న గ్రామాల్లో ప్రజల మధ్య చిచ్చు పెట్టి గొడవలు సృష్టిస్తున్నారని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ. ఆంజనేయులు ఆక్షేపించారు. గురువారం వినుకొండ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాల్లో రాజకీయం చేయడం దుర్మార్గమన్నారు. ఈపూరు మండలం కొచ్చెర్ల గ్రామంలో గణేష్ శోభాయాత్రలో వైసీపీ వర్గీయులు కవ్వింపు చర్యలకు పాల్పడి టీడీపీ వర్గీయుల ఇళ్లపై రాళ్లు వేసి గాయపరచడం దుర్మార్గమని, రక్షణ కోసం అర్ధరాత్రి ఆడపడుచులు పోలీసులను ఆశ్రయించి పోలీసు తీరుపై వ్యతిరేకిస్తూ మహిళలు గ్రామ ప్రజలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పెత్తనం కోసం ఎప్పుడూ గొడవలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు, చక్రాయపాలెం గ్రామంలో కూడా గణపతి ఉత్సవాల శోభయాత్రలో పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి వైసీపీకి తొత్తులుగా వ్యవహరించారని అన్నారు. పోలీసులు ఏకంగా గణేష్ విగ్రహాన్ని నిమజ్జనం చేయడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దౌర్జన్యాలు, దుర్మార్గాలు పెరిగిపోయాయని ఇటువంటి పోకడలకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. వినుకొండ ప్రాంతంలో పేదల బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి ఎమ్మెల్యే అక్రమంగా కోట్లు దోచుకుంటున్నారని విమర్శించారు. బియ్యం, గుట్కా, మద్యం, ఇసుక మాఫియాలకు ఎమ్మెల్యే కనుసన్నలలో వినుకొండ అడ్డాగా మారిందని జీ.వి.ఆంజనేయులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మురికిపూడి సుబ్బారావు పీసాల మురళీకృష్ణ యాదవ్, పి.వి సురేష్ బాబు, రావెళ్ల జగ్గారావు, కొర్ర వీరాంజనేయరెడ్డి, బత్తుల గోవిందరాజులు పాల్గొన్నారు.

## సామాన్యులపై అధిక భారం తగదు : రెడ్డెప్పగారి రమేష్‌కుమార్‌రెడ్డి



రాయచోటి: సామాన్యులపై వైసీపీ ప్రభుత్వం పన్నుల రూపంలో అధిక భారం మోపడం తగదని, మాజీ ఎమ్మెల్యే రాయచోటి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్ రెడ్డెప్పగారి రమేష్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం సంబేపల్లి మండల రౌతుకుంట పంచాయతీ, దేవపట్ల, దిన్నెమీదపల్లి, వంగిమళ్లవాండ్లపల్లె, కొత్తపల్లె, హరిజనవాడ, కుంటకింద పల్లెల్లో నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ మేరకు ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజావ్యతిరేక పాలనపై ప్రత్యేకంగా రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేశారు. జగన్‌రెడ్డి పాలనలో సామాన్యుడు బతికే పరిస్థితులు లేవని, నిత్యావసరాల ధరలతో పాటు, పెట్రోల్, డీజిల్, గ్యాస్, ఆర్టీసీ ఛార్జీలు, విద్యుత్ ఛార్జీలు ఇలా ప్రతి అంశంలో ప్రజలపై భారాలు మోపి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన రంజాన్ తోఫా, దుల్హన్ పథకం, చంద్రన్న పెళ్లి కానుక, సంక్రాంతి కానుక, క్రిస్మస్ కానుకలు తీసేశారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడాలని, టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని రమేష్‌రెడ్డి కోరారు.

## అరాచక పాలనకు చరమగీతం పాడాలి: బోడె ప్రసాద్



పెనమలూరు: జగన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రతి ఒక్కరూ చరమగీతం పాడాలని పెనమలూరు టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం తాడిగడప మున్సిపాలిటీ 3వ వార్డు పరిధిలోని నిర్వహించిన బాదుడే బాదుడు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేక పాలనపై రూపొందించిన కరపత్రాన్ని ఇంటింటికి పంపిణీ చేశారు. అనంతరం బోడె ప్రసాద్ మాట్లాడుతూ... సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని జగన్ దోచుకుంటున్నారని, నిత్యావసరాలతో పాటు చెత్త, విచిత్రమైన పన్నులతో ప్రజల్ని అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. తాగుబోతులను సైతం కూడా బాదేట్టు పెట్టిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఎక్కడ జగన్‌రెడ్డి?

- అనకాపల్లిలో తెలుగుయువత ఆధ్వర్యంలో నిరుద్యోగ రణం నిరసన ర్యాలీ



అనకాపల్లి: నిరుద్యోగ రణం కార్యక్రమానికి ఎవరు ఎన్ని ఆంక్షలు విధించిన, బెదిరింపులకు పాల్పడిన రాము వెనకడుగు వేసేది లేదని తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాం చినబాబు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 30 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని, ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామన్న హామీని అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో తెలుగు యువత నిరుద్యోగ రణం కార్యక్రమాన్ని చేపట్టామని స్పష్టం చేశారు. గురువారం అనకాపల్లి పట్టణంలో నిరుద్యోగ రణం కార్యక్రమ నిరసన ర్యాలీని నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడేళ్ల కాలంలో నిరుద్యోగులను నట్టేట ముంచారని, రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లారని టీడీపీ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ తెలుగు యువత అధ్యక్షులు రాజు, మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తి, మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పీలా గోవింద్ సత్యనారాయణ, బండారు అప్పలనాయుడు, తెలుగు యువత అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తెలుగు యువత నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అధినేత నెల్లూరు పర్యటనను విజయవంతం చేయండి



నెల్లూరు: ఈ నెల 14 నుంచి 16 వరకు జిల్లాలో టీడీపీ అధినేత ఎన్టీఆర్ స్ఫూర్తి- చంద్రన్న భరోసా పేరిట యాత్రను విజయవంతం చేయాలని టీడీపీ నేతలు కోరారు. ఈ మేరకు జిల్లా సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనగానపల్లి మాజీ ఎమ్మెల్యే టీసీ జనార్ధన్‌రెడ్డి, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య, కేంద్ర మాజీ మంత్రి పనబాక లక్ష్మి, నెల్లూరు అర్బన్, రూరల్ ఇన్‌ఛార్జ్‌లు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక నిమజ్జనం




అమరావతి: టీడీపీ కేంద్ర కార్యాలయంలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్సీ అశోక్ బాబు, టీడీపీ నేతలు బుచ్చిరాం ప్రసాద్, దొరబాబు, కావలి గ్రీష్మ, ఎన్ ఆర్ఐ విభాగం కోఆర్డినేటర్ రాజశేఖర్, మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రబాబు పూజలు నిర్వహించి వినాయక విగ్రహానికి వీడ్కోలు పలికారు. పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది ఆటపాటలతో హుషారుగా నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు.



# సర్వేల పేరుతో ఊరి మీద పడి మహిళలను రేప్ చేస్తున్న ప్రశాంత్ కిషోర్ టీం

# వెలిగండ్లలో అంగన్ వాడీ ఆయాపై అత్యాచార యత్నం



**పీకే టీం సర్వేల పేరుతో వస్తే తరిమి కొట్టండి, మహిళలను రక్షించండి**

## అంగన్‌వాడీ ఆయాపై అత్యాచార యత్నం

» పీకే సర్వే బృందానికి చెందిన వ్యక్తిని అనుమానం

వెలిగండ్ల, సెప్టెంబరు 8: రాజకీయ సర్వే పేరుతో అంగన్‌వాడీ ఆయాపై
ఓ వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండ
లంలోని రాళ్లపల్లిలో బుధవారం ఈ సంఘటన చోటు
తెలిపిన వివరాల మేరకు. సర్వే కోసమంటూ బుధ
ఓ యువతి, యువకుడు సచివాలయంలోకి వెళ్లి సి
సేకరించారు. అనంతరం వారిలో ఒకడైన అమీర్‌బాషా
వాడీ సెంటర్‌కు వెళ్లాడు. అక్కడ ఆయా ఒంటరిగా
సెంటర్‌కు సంబంధించిన వివరాలు చెప్పాలని అడి
చెప్పుండగా ఆమెను ఫొటోలు తీస్తూ 'నీవు జీతం
జీతంతో పనిచేస్తున్నావు. నేను ఆఫీసర్‌ను. నీకు
చేస్తాను.' అని చెప్పి అత్యాచారానికి ప్రయత్నించా
దంతో గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. దీంతో

» పీకే సర్వే బృందానికి చెందిన వ్యక్తిని అనుమానం

పోలీసు అప్పగించారు. పోలీసులు ఆమెను పిలిపించి వివరాలు సేకరించారు. బాధి
తురాలు ఆయా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఎన్నికలు దగ్గరప
డుతుండడంతో ప్రైవేటు సర్వే ఏజెన్సీలు గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక పరి

I-PAC
INDIAN POLITICAL ACTION COMMITTEE